# సాహసే లక్ష్మీ


ఆ మాట చెవిని పడినప్పటినుంచీ కమ్మగా ఉండే కోనేటి నీళ్ళు కూడ రుచించడంలేదు ముత్యాలుకు. ఎట్టా రుచిస్తయ్? అనుకున్నాడు. చర్‌మని అగ్గిపుల్లగీసి చుట్ట నాలుగు దమ్ములు పీకి తుపుక్కున ఉమ్మేశాడు. అరుగు మీద నుంచి క్రిందికి దూకాడు. 'అయినా ఆడి కంత అతిశయమా?' అనుకుని పై పంచను గాలిలో ఝళిపించి, భుజం మార్చాడు. ఆరిపో బోతున్న చుట్టను కసికొద్దీ అరు దమ్ములు లాగి దాని రోగం కుదిర్చాడు. 'పట్టుమని పదినిముసాలన్నా తగలడకుండా ఆరిపోటమే? అసలా సుబ్బయ్యశెట్టిగాడి తంతే ఇంత! చచ్చు పొగాకు, సవాశేరు నీళ్ళు తగిలించి గాని అమ్మడు! పెపంచమే మారిపోతా ఉంది! కాకపోతే ఆ కామయ్యకి కళ్ళు నెత్తిమీద కెందు కెల్తాయ్? ఏంచూసుకునో, ఆ మిడిసిపాటు? పిల్లకి నాలుగు ముక్కలు పొట్టన బడేసరికి పరపతి పెరిగి పోయిందనుకున్నాడు కావాల్ను! నాగెరికత యిరచక పడిందనుకున్నడేమొ? తనంత కొర గానోడయినడా? తను సూడక పోతాడా ఏ పాటి సీమంతుడిని అల్లుడుగ తెచ్చుకుంటాడో? ఏ మాత్రం నాజూగ్గాణ్ణి కూతురికి మొగుడుగ చేస్తడో?'

ఆరిన చుట్ట తాలుకు నుసిమాత్రం చెల్లా చెదరై క్రింద పడి ఉంది. ముత్యాలు హృద యంలోని అగ్నిజ్వాలయితే మరీ ఉజ్జ్వలమై పోతోంది. చటుక్కున అరుగెక్కి కూచున్నాడు. అంతలో వెంకయ్య వచ్చి—

"ఏర ముత్తాలూ! అరకెల్లకుండ, అరుగు మీద ఆసనం ఏసినవ్? ఏం రోగమొచ్చిందీ?" అన్నాడు కోపంగా.

"ఆఁ ఎల్తర్లే! మహ అరకలు!. . ."అంటూనే పై పంచ దులిపి, ముక్కుసూటిగా పొలందారి పట్టాడు ముత్యాలు. తండ్రంటే భక్తికంటే భయం ఎక్కువ ముత్యాలుకు. అందుకు కారణం వెంకయ్య వ్యక్తిత్వమనే చెప్పాలి! ప్రతి చిన్న విషయాన్ని కొండంత చేసి, వికృతంచేసి, ఎదటి వాణ్ణి హడలు కొట్టడం వెంకయ్యకు అలవాటు. కొడుకు ఏచిన్న తప్పుచేసినా దాన్ని పట్టించు కోకుండా, ఉదాసీనత వహించిన సందర్భం ఒక్కటైనా లేదు. ముత్యాలు అన్ని తప్పులకు రకరకాల శిక్షలు అనుభవించాడు. సాధారణంగా అతని శరీరంలోని ఏ భాగమూ మృదువుగా ఉండదు. నాటు కట్టెల దెబ్బలతో ఎముకలన్నీ హూనమై, గట్టి పడిపోయినయ్! అతన్ని చూచినవాడు 'మొరటు దున్నపోతు' అనుకుని తీరతాడు. శారీరకంగా ముత్యాలు అల్లాంటి రూపవంతుడు. దానికి తగినట్లు కడుపులో నాలుగు అక్షరం ముక్కలైనా పడలేదు. డొక్క శుద్ధి లేకపోవడం చేత, మాటల్లో పొందిక ఉన్నా, మాధుర్యమూ, అదీ మృగ్యం! సహ జంగా ముత్యాలు కోపిష్టికూడా! అయితేనేం. తనకోపమే తన శత్రువు గనుక, తండ్రిచేత నిర్విరామంగా దండించబడుతూండేవాడు. ఇంకా విచిత్రమైన విషయమేమంటే, ఎన్ని అనుభవాలు అయినా ముత్యాలుకు జ్ఞానం కలుగ చేయలేక పోయాయి. తన కోపమే తన శత్రువన్న సంగతిని గ్రహించుకోలేక పోయాడు. అతని ప్రకృతి అప్పటికీ ఇప్పటికీ అంతే!

అందుకే, "ఆఁ ఎల్తర్లే. . "అని కసురుకు న్నాడు ముత్యాలు.



# 'అభిమన్యు'

*పుట్టినప్పటినుంచి అందరూ అనుకొన్న మాటే అది. అయినా దానికి ఈనాడు విలువ లేదు. బాధ్యులు ఎవరైనా కావచ్చు. పరిస్థితులు ఎలా అయినా పరిణమించనూ వచ్చు. దానిమీదనే జీవితం ఆధారపడి ఉన్నట్లయితే, గుండె దిటవు ఉంటే, అన్నిటినీ మించి మనసారా కోరితే నాటి మాట కల్ల కాదు; నేడూ నిజం చేసుకోవచ్చు.*

దారంట నడుస్తున్నా, ఆలోచనలన్నీ కామయ్య మీదనే ఉన్నాయి! తను పుట్టినప్పుడు అమ్మ అందట— "ఒరే, అన్నా, నీకు అల్లుడిని మాత్తరం ముందరనే యిస్తుండ! మరి నాక్కోడలి నెప్పుడిత్తావో?.." అని. మావ నవ్వేసి, "మన సేతిలో ఏముందే, ఆ దేవుడియ్యాలె, మనక్కాలిగాలె! ఆ అయ్యసల్లగా సూత్తే, మేనల్లుడిని, యింటల్లుడిగ చేసుకోనటే!....." అన్నాట్ట—తన కోమార్రు అమ్మ చెప్పింది. అట్టాంటి ముఖ్య యిసయం ఎట్టా మరుస్తడతను? తనకు ఐదేండ్లు వచ్చిరాక మునుపే, మావకు కూతురు పుట్టనే పుట్టింది. పుట్టినేలనుంచి, ముత్తాలు పెళ్ళావనే దాని ముఖాన రాసినారట అందరూ! అమ్మా అంతే అనుకుంటా ఉంది, అయ్యా అనుకునే ఉండొచ్చు! ఇక మావ మనస్సు తనకి తెలిసిందే నాయే! సత్తాలు ఎవరి పెళ్ళావంటే, ఠకీమని ముత్తాలు పెళ్ళామని సెప్పేటంత పచారమ్మైపోయిన బతుకు సంగతి! మద్దె కాలంలో అమ్మ కాస్త తనకు దుక్కాన్ని మిగిల్చి కట్టాలు తీసుకునిపోయింది. అయ్య ఉండీ వుకుటే లేకా వుకుటే! ఆ అయ్య ఎంతకేలకీ పొలము, అరక, ఎద్దులు, దున్నలు, ఆవుల ముచ్చటి తప్పిస్తే, తన సదువు సంగతి గాని తన పెళ్ళిమాటగాని ఏవన్నా తలిత్తేనా? పాపిమొగమన్నా కడక్కుండా, అరకో అరకని వూదర పెడతా ఉండడు! తలొగ్గిపోతే సరి, లేకుంటే నానా తిట్లు. ఆటికి తోడు అవూట పస్తు! బతుకు ఒక సావుగా తనకనిపిస్తా ఉండది. అయినా, సావడం ఎట్లా? దానికి ఏదారీలేదు— బలవంతాన పాణం తీసుకోవడం తప్ప. ఛీ, ఛీ! ఎవర్ననుకునేం లాబం—తన బంగారం మంచిది కానపుడు! ఆ అయ్యే తనకు కానోడయిపోతా ఉంటే, దుక్కపడిపోటంమినా సేయుగలిగిన దేవుండది? చెప్పుకింద నల్లిలా తన బతుకు ఎన్నాళ్ళిట్టా నలిగి పోవాలి? చెప్పు వత్తిడి మరీ మరీ ఎక్కువయిపోతా ఉండె! సివరకు ఆ యెంకయ మామ కూడ తన కన్నాయం సేయుటానికి సిద్ద పడతా ఉన్నడు. ఏమీలేని యెంకయ మామ, రెక్కాడితే గాని డొక్కాడని మామే, ఎంత నచ్చినా పాతికెకరాల భూవసతిగల సొచ్చాత్తు తనలాంటి మేనల్లుడికి పిల్ల నియ్యటానికి యిష్టం లేక, అడ యీడ సంబందాలు ఎతుకుతున్నాడంటే తనకెంత సిగ్గు చేటు? తలవొంపులు? సిన్నాటి ముచ్చటి లేమయిపాయె? అసలు, కోరిక లేమయిపాయె? సివరికిప్పుడు రకత సంబంధాన్ని కూడ తెంచుకో చూతున్నాడు మామ! మామ వచ్చి అడక్కుండ ఉంటే సాలు, యీడన్నా నాలుగెకరాల భూమి గిట్ట యిచ్చేవోడు దొరుకుతాడేమోనని గవుసువుగా ఉండి పోయిండు అయ్య! కాని, సత్తాలంటే తనకో(బెమ! అమ్మ బతికున్న



దినాల్లో తను ఎన్నో దఫాలు మామ ఇంటికి పోయాడు. సత్తాలును సూచాడు. సత్తాలుతో ఆడుకున్నాడు! సేతులు సేతులు కలిపి తిరిగాడు. ఒక కంచంలోతిని, ఒక మంచంలో పడుకున్నారు. తమ అన్యోన్యతను సూసి అమ్మ మామ, సివరకు అత్తకూడ ఎంత ముచ్చట పోతూండేవారు. అచ్చం సిలకా గోరింకలా ఉన్నారనే వోళ్ళు. అట్టాంటి భాస తన కాదినాల్లో మనసుకంటేది కాదు. కాని, గ్నాపకున్న యామాటలన్నీ! అత్తా మామయ్యకూడ తమింటి కెన్నోసార్లు వచ్చి నరు. సత్తాలు కూడ వచ్చేది! సత్తాలువత్తే ఎంతో సంతోషమేసేది! తన తెలివంతా సూ పెట్టేవోడు! తన్ను ఎంతో గొప్పో డనుకోవాలని పిమీమొ, ఇంతలు, యిస్త్రితాలు సేత్తుండేవోడు. తన సేష్టలకు సత్తాలు ఎంతేసి నవ్వేది! పళ్ళన్ని బయట పడేట్టు నవ్వేది! 'పళ్ళికిచ్చ' అని ఎగ తాళి పట్టించేవోడు తను! మూతి ముత్తెమంత చేసి ఎక్కెక్కి ఏడుస్తా అళ్ళమ్మకాడికి పోయేది! ఏదో బయంతో తనెటో పారిపోయేవోడు. బాగ అలసమయినాక, అకలయినపుడు యింటి కొచ్చేవోడు తను. తనకోసమేన్నట్టు సత్తాలు గడపలోనే నిరీచ్చిస్తా కనిపించేది. దానికెంత పేమోకదా తనమీద! ఏడిపించినా, ఎదురు మాట్టం మానలేదు పిచ్చిది!

ఓ సారి దాపుకెల్లి—"సత్తాలూ! అత్తతో సెప్పినావా? యింకా కోపం తగ్గలేదూ?" అన్నాడు.

"పో! నాతో మాట్టాడబోకు. . ." అని విస విసలేచి లోనకి పరుగెత్తిపోతే అవియకతం గానే దాని జడను చేతికి లంకించుకున్నాడు.

"వొదులూ, వొదుల్తావా, లేదా?" అని ఇటు కేసి మళ్ళకుండనే గొండిరించడం మొదలెట్టింది సత్తాలు. అంతమాత్తరానికి తను బయపడే గటమా? గట్టిగా పట్టుకుని లాగాడు.

"అమ్మా! ! !" అని గావుమని కేకేసింది సత్తాలు. ఆ అరుపుకి తన గుండె జల్లుమంది. అత్త పురుకులు తీసుకుంటా వచ్చి పడింది. తన పానం పైదిప్పైనే పోయింది! ఒళ్ళంత తడవటంతోపాటు వణక సాగింది. ఇంకేముంది? అప్పటికోపమే పూర్తిగా చల్లారుండదు! మరల యిదోటి! తనకి సావు తప్పదు. అమ్మకి తెలిత్తే మరి నాలుగు ఎక్కువే గాని, తీసివేతే ఉండదు. బయంతో కళ్ళు రెండు ముద్దలే అయ్యా యి! ఏమనుకుందో అత్త, పురుకుతావొచ్చి నదల్లా, పూరకే వెనక్కు తిరిగి పోయింది.. కొంచెం నవ్వుకున్నట్టుగా కూడ గమనం పోయింది. తడిసి ముద్ద గట్టిన కళ్ళను చొక్కాతో తుడుసుకోబోతే, సత్తాలు దగ్గరి కొచ్చి "అమ్మకు సెప్పలేదు బావా! నీవు ఎక్క డికో కనబడకుండా పోతే, దిగులేసి, గడపలో కూచుండ. . . .నామీద కోపమొచ్చిందా?..."

# సాహసి లక్ష్మి

అంటూ తన చెయ్యి పట్టుకుని లోనికి తీసి కెళ్ళింది సత్తాలు. అట్టాంటి అమాయకపు సత్తాలు, అట్టాంటి వెన్నంటి మనసుగల మనువు దొరకటం ఎంత గనం? ఎంత అదురుష్టం? సెక్కు సెదరని తన ప్రేమ, అభి మానం, అనురాగం, అన్నీ పటాపంచలై పో వలసిందేనా? యీ బతుక్కంటే, ఏదో సాహ సంసేసి అటో ఇటో తేలుసుకోవటం మంచిది కదా! అంతకన్నా తనకి గతియంతరం లేదు. అంతా దేవుడి దయ. . . .

"ఏర ముత్తాలూ, ఏరోగం వచ్చిందర యీయాల! అడ తంతే యీడొచ్చి కూలడి నచ్చినోవ్! ఏం అరక తోలవా?" అనుకుంటూ వచ్చాడు వెంకయ్య.

"ఏమొ! నాకియ్యాల వంటో బాగలేదు..." అన్నాడు ముత్యాలు తండ్రి ముఖమన్నా చూడ కనే.

"ఒరేయ్, నాకు ఎరకేరాసీ ఎత్తులు, జిత్తులు అరక తోలక పోతే, అడక్కతినాలసిందే! లే, లెగు" అని వెంకయ్య గర్జించాడు పెద్దపులిలాగ, ఈసారి ముత్యాలు ఏమంత చలించ లేదు. అక్కడ్నుంచి కదల నన్న కదలక—

"ఈ యెదవ బతుక్కంటే అడక్క తినడమే మేలు! అయిగ యింత తిని, నిచ్చిం తగ నిదుర పోవచ్చు. . ." అన్నాడు తలను ఒక్కసారిగా విసిరికొట్టి. వెంకయ్యకు అరికాలి మంట నెత్తి కెక్కింది!

"సరే, అట్టనే కానియ్యరా, ఎటన్న ఎల్లు కొని, అడుక్కునే తిను, ఎంత అయిగుంటదో సూద్దుగాని. . . . ."

అని, పొలంలోకి వెళ్ళబోయాడు. అంతలో ముత్యాలు—

## 'నైట్ డ్యూటీ'

*పోలీస్ ఇన్‌స్పెక్టర్ భార్య ఒక రాత్రివేళ భర్తను లేపి, "ఏమండీ, ఇంట్లో దొంగ పడ్డాడు. లేవండీ. నాకు భయంగాఉందండీ" అన్నది.*

*ఆ ఇన్‌స్పెక్టర్ గారు నిద్ర మత్తులో—"అబ్బ. ఏమిటేసీగోల! నైట్ డ్యూటీ వాళ్ళు చూసు కుంటారు లేవే" అన్నాడు.*

—ఎస్. సీతారామమూర్తి
(విశాఖపట్నం—2)

"ఇదిగో అయ్యా, ఇక నీయిష్టమొచ్చినట్టు సేసుకో! నాదారి నేను సూసుకుంట, నాకీ నరకం వద్దు. నాకీరుసీపసీ లేని బతకూ వొద్దూ! దండం!. . ." అని విస విస వాగుదారి పట్టాడు. వెంకయ్యకు ఎక్కడలేని ఆశ్చ ర్యమూ కలిగింది! ముత్యాలుకు ఇంత తెగింపు సాహసం ఉందని కలలోకూడ వూహించలేదు వెంకయ్య. కాని, ఏం చేయటానికి తోచక నిర్విణ్ణుడై, ముత్యాలు వాగుదాటేదాక చూశాడు. ముత్యాలు, అడుగులు మహావేగం గాను, తేలిగ్గాను పడుతున్నాయ్!

* * *

"సత్తిలచిమీ! సత్తిలచిమీ!. . ."

గబుక్కున వెనక్కుతిరిగి చూసింది సత్యాలు అని పిలువబడే సత్యలక్ష్మి. మామిడిచెట్టు నీడలో చమటలు కారుస్తూ నిల్చున్న ముత్యాలును యిట్టే పోల్చుకుంది. ఆశ్చర్య పడ్డది. అంతలో ఆనందమూ రేగింది. మరు క్షణమే చెప్పలేని సిగ్గు. ముత్యాలంటే తనబావ! సిన్ననాడు సిలిపి సేష్టలతో తన్ని కవ్వించి, నవ్వించి మరులు గొలిపినబావ! సత్యలక్ష్మికి ఏమీతోచలేదు. పేడతట్ట అక్కడ పారేసి యింటికి పారిపోదామనుకుంది. కాని, అదేం మర్యాద? వచ్చిన బావ సరాసరి యింటికి రాక యీడకొచ్చి ఆగిండు ఎంసేటనో? బావకూడ ఎరకయిందేమొ అయ్యతనకి మనువు సెటుకుతున్నడని. ఆ కోపంతో యింటికి రా దలసకనే వూరి బయటనే ఆగిపోయాడా? అంతే, తప్పక అదే నిజం. . అనుకున్న సత్యలక్ష్మి మెల్లగా పిల్లిలా అడుగులేసుకుంటూ, కొత్త పెళ్ళి కూతుకులా దగ్గరికెళ్ళింది. ముత్యాలు కారుతున్న చమటను తుడుచుకుంటున్నాడు. ముఖంలో ఆందోళన పొడగట్టింది సత్యలక్ష్మికి.

"ఏం బావా, సత్తిలచిమీ, అనినిండా నోరార పిలిసినవూ? కొత్తగా కనిపించినవా? సత్తాలూ అంటే సరిపోయేదిగా!. . ." అంది మొహ మాటంగా.

"మీ అయ్యకి కళ్ళు నెత్తికెక్కిపోయాయె! మాఅయ్యకి కళ్ళే లేకపోయె! ఇక నాబతుక్కి సుకం ఎక్కడుంది సత్తాలూ! కన్నతండ్రి, కన్నినియ్యాలిసిన మేనమావ ఇద్దరూ ఇరో దులే నాకు! ఇంటికాడనుంచి ఎల్లొచ్చినా సత్తాలూ! అస నీపైన ఉండి యింతదూరం కాళ్ళు కొట్టుకుంటూ వచ్చిన! నీతోడు నాకుంటే కండలు కరిగేట్టు కష్టపడదామని ఉంది. లేదంటావా, యింతటితో నాకీబందనం తీరి పోయినట్టే! చెట్టునక, గుట్టనక, పుట్టనక, పగలో బతుకు, రేయోబతుకు, రోజుకోబతుకు సావకుండా బతుకుతాఉండా! ఇంతే సత్తాలూ! మాలచిమిలా నాయెంటవచ్చి, నన్ను ఉద్ధరిత్తావో, అళ్ళిద్దరితో కలిసి పోతవో అతట్టలోని పేడ ఎండేలోపు సెప్పాలె లచిమీ!" ఒక్క

గుక్కలో పాఠం ఒప్పజెప్పినట్లు చెప్పేశాడు ముత్యాలు. సత్యలక్ష్మికి అడవిలో పడినట్లయి పోయింది. నిల్చున్న పాటున అల్లాంటి క్లిష్ట సమస్యను ఎలా పరిష్కరించడం ? సమాధాన మేమని చెప్పడం? తనతో లేచిరమ్మంటున్నాడు బావ! ఎంత అపవాదు! ఎంత అప్రతిష్ఠ! అయ్యకు తెలిస్తే యింకేమన్నా ఉందా?

"బావా! యింతకీ నన్నేం సెయ్యమంటవ్?" అనడిగింది బెరుగ్గానే—ఏం చెబుతాడోనన్న భయంతో.

"ఇంకేముంది లచిమీ! మీ అయ్య ఎట్టాగ నిన్నింకెవడికో కట్టబెట్ట సూత్తుండు! నీకదే యిట్టమయితే, ఏం లేదు. నన్ను సేసుకునే యిట్టముంటే, అతట్టనాపాటున వదిలేసి నాయెంటరా! రెక్కలొచ్చిన పక్షులమాదిరి ఆయిగ బతుకుదాం! నాలుగు దివాల బతుకే సాలు లచిమీ, నలుగురు నవ్వేదిగుండాలి! మనసు నొచ్చకుండా ఉండాలె! ఏమంటవు?". అన్నాడు ముత్యాలు భుజంమీద చేయివేసి.

సత్యాలుకు పరిస్థితి వెనుక నుయ్యి, ముందు గొయ్యిలా అనిపించింది. అయినా ఒక సబబైన కారణం బావతో వెళ్ళమనే ప్రోత్సహించింది. ముత్యాలు తనకెట్లాగూ బావే! తను పుట్టినాడే తనకీరాత రాసిఉంది. మధ్య నొచ్చినమార్పులు, మనసులను దూరం సేసినయి. రాకపోకలే లేవు. అత్తసావుతో తనయ్యకు ఆ గడప తొక్కే బుద్దే నశించిపోయింది. మావకు అసలు తమ గడప తొక్కాలిసిన పనేముంటుంది? అత్త బతికుండే దినాల్లో తనూ బావా ఎంత సరదాగా ఆడుకునేవోరు! అత్తకిచ్చినమాట అయ్య తప్పు తున్నడు. మావకేమో కొడుకుగతే పట్టక పోయె! ఇక బావబతుకు దిక్కు లేనిదనేగా అర్థం! ఎట్టా చూచినా తను బావను ఆదు కోడమే న్యాయంగా ఉంటది ! ఇష్టమొచ్చిన మొగుడితో అష్ట కట్టాలైనా భరించ వచ్చు! ఒకరికి ఒకరికోసమొకరు నచ్చినా సంతోషమే! ఇద్దరు పెద్దోళ్ళు బుద్ధిహీను లయినపుడు, కలకాలం కాపరం సెయ్యాల్సిన తమ బతుకులను కర్మకొదిలి కూసుంటే, ఎర్రి ఏదాంతమే మిగులుతుంది! చీకటి బతుకును కోరికేస్తుంది.

"బావా ! ఏదిఏమన్నాగానీ! నేనూ తెగిస్తా వుండ. పదయిదే పయానం, సీకటయే సరికి టవునుకు సేరాలె! ఆ తరువాతే అన్ని యిన యాలు" అంది ముత్యాలు చేయిపట్టుకుని. ముత్యాలుకు వేయి ఏనుగుల బలం దొరికి నట్లయింది. ఒక్కసారి దమ్ము ఎగబీల్చాడు!

"లచిమీ! నీవెంత మంచిదానివి లచిమీ ! నా బతుక్కి సుక్కానివి లచిమీ! ఇక నాకు బయం లేదు! ఈ నరకానికి దూరంగా, సొరగానికి దగ్గరగా రా ఎల్లిపోదాం. రాలచిమీ ! కడసారిగా ఈ వూరికి, ఈ మామిడి తోటకు దండంపెట్టు! సిన్నతనంనుంచి పీదకతంతో కలిసిపోయిన అబిమానాన్ని, పేమను కడిగిపారేసుకో! కట్టులు




"పళ్ళోయమ్మ పళ్ళు" చిత్రం—ద్రోణాదుల పెంచలరావు

## సాహసి లక్ష్మి

కట్టేనా ఆగని కన్నీటి ప్రవాహాన్ని అపారంగా సాగనియ్! వాటిని మిగుల్చుకొని యెంట తీసుకుపోవద్దు లచిమీ! నేనూ అదేపని సేసొచ్చినా!

లా, బయులుదేరు. . .'' అని, ముత్యాలు సత్య లక్ష్మిని వెంటబెట్టుకుని మామిడితోట పక్కగా నడక సాగించాడు. సత్యలక్ష్మి పదిసార్లన్నా తను పుట్టి పెరిగిన పూరువంక చూసింది. అమ్మ అయ్య అంతా గుర్తుకొచ్చారు. భావురు మని ఏడిచింది! కాని, ముత్యాలు గమనించలేదు. కళ్ళు తుడుచుకుంది! 'జీవితంలో ఇంతకు మునుపుగాని, ఇకముందుగాని సంభవించే అవ కాశం లేని ఘటన'! తన నిరణయం మంచిది— ఇట్లాంటి దుక్కం తాతికాలకంగా ఉండేదే! కాని, తన నిరణయం తన బతుకు బాటను శాసివతంగా ఏర్పరుసతుంది.....'

బాగా దూరమై పోయిన ముత్యాలును. కలవటానికి గబ గబ అడుగు లేసింది సత్యలక్ష్మి. ముత్యాలు లక్ష్మిచేతిని తన చేత్తో పట్టు కున్నాడు. ★

## ఆత్మవంచన

(51వ పేజీ తరువాయి)

ఏకాకిగా జన్మించిన నాకు, తోబుట్టువుగాని ఒక సోదరి ఉంటుందనడంలో ఎంతటి మధుర మైన అనుభూతి!

నా చూపుకు రామారావు ముఖం మసకగా కనిపించింది.

''సింహం!—ఈ పూట నీకీ సంకెళ్ళు తప్పవు. లక్ష్మి ఉచితమని భావించేదాన్ని నేనెప్పుడూ కాదనను. కంటతడి తుడుచుకో!'' అన్నాడు రాజారావు.

''లేచిరండి! భోజనం రెడీ!'' అని అవతల నుండి లక్ష్మి కంఠం వినిపించింది.

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

• • •

''ప్రియమిత్రుడు నరసింహంకు—

నువ్వు పంపిన వివాహ శుభలేఖ అందింది. శుభకార్యం చేసుకోబోతున్న నిన్ను అభినందిస్తూ నీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆశిస్తున్నాను.

నా మనస్సు ఏమీ బాగుండని కారణంచేత నీ పెళ్ళికి రాలేకపోతున్నందుకు, మరేమీ బాధ పడకు. నా మనస్సులోని వేదనను ఎవరి తోనూ చెప్పుకోలేని స్థితిలో ఉన్నానిప్పుడు.. అయినా, చిరకాలమిత్రుడివి కాబట్టి, నాబాధ అను విని, అర్థం చేసుకో కలిగినవారు— నీకంటే మరొకరు నాకీ ప్రపంచంలో ఉండరని నాకు తెలుసు. అందుకే—ఏకాకినైన నన్నుగురించి ఈ ఉత్తరం మూలంగా తెలియ జేస్తున్నాను.

నిజమే, నేనిప్పుడు ఏకాకిని! తోడునీడను జీవిత భాగస్వామిని కోల్పోయిన వ్యక్తి ఏకాకి గాక మరింకేమిటి?

సింహం!

ఏమిటో వ్రాస్తున్నానని ఆశ్చర్యపోకు. సావధానంగా చదివి అర్థం చేసుకో! మొన్నీ మధ్య నువ్విక్కడికి వచ్చినప్పుడు నన్ను కొన్ని మాటలడిగావు—నీకు జ్ఞాపకముందా?

'దేశంలో పేరుమోసిన రచయిత వయ్యావు. చేతినిండా సంపాదిస్తున్నావు. అయినా ఆనందం అదీ నీలో ఎక్కడా కనిపించదేం? పదేండ్లనాటి లాగే ఉన్నావేం?' అని అడిగావు.

నీ ప్రశ్నలకు నేనప్పుడే జవాబివ్వాలని ఉబలాట పడ్డాను. కాని, నాలోని చెడుగుణా అను నేనే నోరువిప్పి ఎలా చెప్పగలను? ఇప్పుడు రాస్తున్నాను......

నిజంగా సాహిత్యం ఈలాంటిదని నాకు పూర్తిగా తెలియదు. లక్ష్మి నన్ను చేపట్టక ముందే చిన్న కథలనూ, వ్యాసాలనూ తరుచూ రాస్తూ ఉండేదని తెలిసింది. సంసారంలో ప్రవేశించిన తర్వాత గూడా రచనలు సాగించింది. కాని అందులో మార్పు జరిగింది. వ్రాయడం తను వ్రాసినా, పేరు మాత్రం నాదే ఉండాలని పట్టు పట్టింది. మొదట అలా పిల్లేదని కోరాను. లక్ష్మి వదనం వాడిపోయింది.

'భారత స్త్రీకి భర్తే భగవంతుడు. తన భర్త గౌరవ ప్రతిష్ఠలు ఆమెకు గర్వకారణం. ఆనందదాయకమైనవి. నేనూ అదే వాంఛి స్తున్నాను. మీరు ఉండగా, నాకు పేరు ప్రతిష్ఠలు రావడంలో న్యాయం లేదు. కాకుంటే వ్రాయడం మానుకుంటాను. ఆ తర్వాత మీ యిష్టం' అంది లక్ష్మి. నేను, ఆమె ఆత్మ సంతృప్తికోసం సరే అన్నాను. లక్ష్మి నిజంగా నాభాగ్యలక్ష్మి. తీరిక ఉన్న సమయాలలో వ్రాయసాగింది. ఆమె శ్రమ ఫలించింది. అన్ని పత్రికలలోను ఆమె వ్రాసి పంపే రచనలు నా పేరిట ప్రచురిత మయ్యాయి. అలా నేను గొప్ప రచయితగా చెలామణి అయ్యాను. అయితే, రచనల ప్రతిఫలాలను ముట్టుకుం టున్నప్పుడల్లా ఆత్మవంచన చేసుకుంటున్నట్లు క్రుంగిపోని సమయం లేదు. కాని—

నరసింహం!

నాకోసం, నా ఆనందంకోసం—జీవిస్తూ శ్రమించిన నాభాగ్యలక్ష్మి నన్ను ఏకాకిగా విడిచిపెట్టి వెళ్ళి పోయింది. అవును. ఈ లోకం విడిచే వెళ్ళిపోయింది. ఏ డబ్బుకోసం శ్రమించిందో, ఆకూడబెట్టిన డబ్బుతోనైనా నేనామె శరీరాన్ని నిలబెట్టుకోలేక పోయాను.

ఇక నేనేమీ రాయులేక పోతున్నాను. ఒక్క మాట—

ఇక మీదట—ఏ పత్రికలోనూ—నా పేరు గల రచనలను నువ్వు చూడలేవు.

నన్ను క్షమించు.

రాజారావు.''

మిత్రుడి ఉత్తరం చదివి పూర్తిచేసిన నాకళ్ళనుండి రెండు నీటిబొట్లు ఆ ఉత్తరం మీద రాలాయి........ ★


స్థాపితం 1920

రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)

గోపాలపురం, తూ. గో. జిల్లా

కుష్ఠు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు శాస్త్రీయ ప్రత్యేక చికిత్స.

ఆయుర్వేద ఔషధములు లభించును

→ కేటలాగు సలహా ఉచితము

సినిమా నటులు

మీరు సినీకారులుగారిచే, నెలకు మంచివరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

BOMBAY FILM SERVICE
(W.A.P.) Phagwara (N.R.)

తాంబూలప్రియులకు

రుచి

RUCHI

సుగంధ ద్రవ్య సముదాయము.
పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు చేర్చబడినది.
అన్ని కిరాణా కొట్లలో దొరుకును.
కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.
¼ పౌ. రు. 3—25, పోస్టేజి అదనం.
నాసాకాస్మటిక్సు, విజయవాడ—2.